# అంతర్జాతీయ రంగస్థల సంస్థ

## అంతర్జాతీయ ప్రదర్శనా కళల నిర్మాణసంస్థ

### ప్రపంచ రంగస్థల దినోత్సవ సందేశము 2021 - మార్చ్ 27.

### సందేశ రచయిత్రి జీవిత విశేషాలు - హెలెన్ మిర్రెన్ , యునైటెడ్ కింగ్డమ్

### రంగస్థల, సినిమా, టెలివిషన్ కళాకారిణి

**ఆంగ్లం ( మూల సందేశం )**

---

### హెలెన్ మిర్రెన్ , యునైటెడ్ కింగ్డమ్

**రంగస్థల, సినిమా, టెలివిషన్ కళాకారిణి**

హెలెన్ మిర్రెన్ అంతర్జాతీయ వృత్తిలో ఖ్యాతి గడించిన అత్యుత్తమ కళాకారిణిలలో ఒకరు , రంగస్థలం, సినిమా, టెలివిషన్ లలో అంతటా ఎన్నో శక్తివంతమైన , అద్భుతమైన ప్రదర్శనలతో ఎన్నో అవార్డులు గెలుచుచుకుంది, 2007 లో ది క్వీన్ లో తన ప్రతిభావంతమైన ప్రదర్శనకు అకాడమీ అవార్డు కూడా అందుకున్నారు.

**రంగస్థలం**

హెలెన్ మిర్రెన్ నట జీవితం జాతీయ యువ కేంద్రం లో క్లియోపాత్ర నటనతో ప్రారంభమైంది . తరువాత ఆమె మాంచెస్టర్ లో ప్రతినిధిగా కనపడి, ఇంక అక్కడ నుండి రాయల్ షేక్ స్పియర్ కంపెనీలో చేరింది. తరువాత 4 సంవత్సరాలు అక్కడ గుర్తింపు తెచ్చుకున్న తరువాత , హెలెన్ మొత్తం దర్శకత్వ బాధ్యతలను తీసుకుంది, అప్పుడు ప్రఖ్యాత పీటర్ బ్రూక్స్ రంగస్థల కంపెనీ సెంటర్ డే రెసెర్చే రంగస్థలంతో పని చేయటానికి వెళ్లి , అమెరికా , ఆఫ్రికా అంత ప్రదర్శనలు ఇచ్చింది .

అప్పటి నుండి ఆమె వెస్ట్ ఎండ్ , ది ఫ్రింజ్,రాయల్ షేక్స్పియర్ కంపెనీ , జాతీయ రంగస్థలం, అమెరికాలో బ్రాడ్వే నిర్మాణాలతో పాటు ఏ మంత్ ఇన్ ది కంట్రీ , దేనికైతే ఆమె టోనీ నామినేషన్ అందుకుంది, ఇంకా ది డాన్స్ ఆన్ డెత్ బ్రాడ్ వే మీద ఇయన్ మాక్ కిల్లంతో నటించి, అనేక రంగస్థల కార్యక్రమాలతో తన నటనా ప్రతిభను విస్తరించింది .

తదుపరి నిర్మాణాలలో దోన్మార్ వేర్హౌస్ వద్ద ప్రదర్శించిన ఓర్ఫియస్ డిసెండింగ్, నేషనల్ థియేటర్ దగ్గర ప్రదర్శించిన మౌర్నింగ్ బికమ్స్ ఎలెక్ట్రా, దీని కోసం ఒలీవియర్ అత్యుత్తమ నటి అవార్డుకు ఆమె పేరు ప్రతిపాదించారు.

ఆమె 2009 లో నికోలస్ హైట్నర్ దర్శకత్వం వహించిన రాసినెస్ ఫెడరే అనే శీర్షిక పాత్రతో నేషనల్ థియేటర్ కు తిరిగి వచ్చింది. ఎప్పుడైతే ఎన్ టీవీ లైవ్ కి మొదటి రంగస్థల నిర్మాణంగా ప్రదర్శించారో ,ప్రపంచం అంతటా సినిమాల్లో చూపించినప్పుడు ఇది చరిత్ర సృష్టించింది .

లండన్ లోని వెస్ట్ ఎండ్ లో ఈ మధ్య న 2013 లో పీటర్ మోర్గాన్ రచించి, స్టీఫెన్ దాల్డ్రి దర్శకత్వం వహించిన ది ఆడియన్స్ అనే ప్రదర్శనలో ఈమె రాణి ఎలిజబెత్-2 పాత్రను పునః సృష్టి చేసింది .

ఈమె ఒలీవియర్ అవార్డు, అత్యుత్తమ నటనకు వాట్స్ ఆన్ ఆ స్టేజి అవార్డును గెలుచుకుంది. ఫిబ్రవరి 2015 లో ది ఆడియన్స్ న్యూయార్క్ లోని గెరాల్డ్ స్చియోన్ ఫెల్డ్ థియేటర్ కు మార్చారు, హెలెన్ మిర్రెన్ దానికి కూడా శీర్షిక పాత్రకు ఆమెకు అత్యుత్తమ నటిగా టోనీ అవార్డు గెలుచుకొంది.

## చలనచిత్రం మరియు టెలివిషన్

రంగస్థలం మీద ఆమె వృత్తితో పాటు అదనంగా హైలెన్ మిర్రెన్ చలన చిత్రం, రంగస్థలంలో అత్యుత్తమ నటిగా పేరు సాధించుకుంది.2003 లో హెలెన్ మిర్రెన్ ను బ్రిటిష్ సామ్రాజ్యంలో అత్యున్నత స్థానంలో నియమించారు.

ఆమె రంగస్థల ప్రస్తానం, చలన చిత్ర, టెలివిషన్ లో చేసిన కార్యక్రమాలు, తాను ప్రకటిస్తున్న విరాళాలు , తన జీవితం గురించి మరిన్ని వివరాల కోసం ఆమె స్వంత వెబ్సైటు www.helenmirren.com నుంచి తెలుసు కోవచ్చు .

-

***TRANSLATION INTO TELUGU:***
***Dr.P.V.RADHIKA, VIJAYAWADA, ANDHRAPRADESH.***
***MOBILE NO: 9849449735.***